# ఇదంతా దేన్నిగూర్చి? (1:8)

అపొస్తలుల కార్యాలకు అతి చిన్నదైన అవుట్‌లైన్ 1:8లో ఉంది: (1) యెరూష లేములో సాక్షులైయున్నవారు (1-7); (2). మిగిలిన పాలస్తీనాలో సాక్షులైనవారు (8-12); (3) భూదిగంతములవరకు సాక్షులైయున్నవారు (13-28). కొందరు ఈ గ్రంథాన్ని రెండు భాగాలుగానే విభజిస్తారు. మొదటి భాగంలో వారు ఒకటిని, రెంటిని కలుపుతారు. మరి కొందరు ఈ రచనను నాల్గు భాగాలుగా విభజిస్తారు. అయితే వీరు తొలి రెండు పాయింట్లను రెండింటిగానే ఉంచి, 13-28ని రెంటిగా విభజిస్తారు: అంటే (3) పౌలు సువార్త ప్రయాణాలు (13-21); (4) పౌలు చెరపట్టబడి, కడకు రోముకు తరలింపబడడం (22-28). తక్కినవారు యింకా వ్యత్యాసమైన రీతిలో ఈ పుస్తకాన్ని విభజిస్తారు. ఉదాహరణకు, లూకా ''సంగ్రహంగా చెప్పిన వాఙ్మూలాన్ని'' లేక కథనాన్ని సహజమైన విభాగపు పాయింట్లుగా ఉపయోగించుకొని, ఈ రచనను ఆరు భాగాలు చేస్తారు (అపొ. 6:7; 9:31; 12:24; 16:5; 19:20; 28:30-31).

మన పఠనంకొరకు, అపొ. 1:8లోని మూడు భాగాలను ఉపయోగించుదాం: మూడవ భాగాన్ని మాత్రం రెండు చిన్న భాగాలుగా విడదీద్దాం:

I. యెరూషలేములో సాక్షులైయున్నవారు (1-7)
II. మిగిలిన పాలస్తీనాలో సాక్షులైయున్నవారు (8-12)
III. భూదిగంతములవరకు సాక్షులైయున్నారు (13-28)
   A. పౌలు యొక్క సువార్త ప్రయాణాలు (13-21)
   B. పౌలు బంధకాలు, రోముకు కొనిపోబడడం (22-28).[1]

## చర్చనీయాంశాలు

అపొస్తలుల కార్యగ్రంథాన్ని ఆయా స్థాయిల్లో పఠించవచ్చు. ఆయా అంచలతో కూడింది గాన, మొదట ఒక అంచలో ఒక విషయాన్ని నొక్కి చూస్తూ ఈ పఠనాన్ని కొనసాగించవచ్చు, వెంటనే దానిలో మరో విషయాన్ని నొక్కి చూస్తూ అలాటి లాభాన్నే పొందవచ్చు. అపొస్తలుల కార్యగ్రంథాన్ని ఏయే కోణాల్లో సమీపింపవచ్చో, ఈ క్రింద ఉదహరించబడ్డాయి:

### 1. గత కాలములు

అపొస్తలుల కార్యాలు చరిత్ర అనే దృష్టితో గతసంభవాలను చదువవచ్చు: అంటే,

ఎప్పుడు, ఎక్కడ, ఏమి, ఎందుకు జరిగింది? అనే కోణంలో సంగతులను ఆలోచింప వచ్చు. స్పష్టంగా సంగతులు అగుపడేలా మనుష్యులకు చూపగలిగితే, ఇది చాల ఆకర్షణీయమైన పఠనంగానే ఉంటుంది. లూకా యొక్క చరిత్ర ఎవరిని ఉద్దేశింపనిది, ఉత్సాహంలేనిది కాదు. దేవుని ప్రజలను పోత్సహించే సాధనంగా అతడు దానిని ఉపయోగించాడు.

పాతనిబంధన చరిత్ర రచయితల యొక్క అడుగు జాడల్లో లూకా నడిచాడనేది నిస్సందేహం. అతడు కేవలం చరిత్ర మాత్రమే వ్రాయడంలేదు; అతడు పవిత్రమైన లేక మతసంబంధమైన చరిత్రను రచించాడు. మనుష్యుల జీవితాల్లో - పరిశుద్ధాత్మ ద్వారా,[2] దేవదూతలద్వారా,[3] ప్రేరేపింపబడిన ప్రవక్తలద్వారా[4] దేవుడు సంచలనం కలిగి స్తున్నారు. కడకు యేసుక్రీస్తుద్వారా కూడా ఆయన ఈ కార్యాన్ని జరిగించారు![5]

## 2. సూత్రాలు (నియమాలు)

అపొస్తలుల కార్యాలను దైవ సూత్రాలు, లేక నియమాలనే కోణంనుండి చదువవచ్చు. రక్షణను గూర్చిన సత్యాన్ని మనం ఈ గ్రంథంలో కనుక్కోవచ్చు. దేవుని వాక్యం ప్రకటింపబడింది. (దేవుని వాక్యానికి అపొస్తలుల కార్యాల్లో నలభైకంటే ఎక్కువైన రిఫరెన్సులున్నాయి). ప్రకటనకు క్రీస్తు కేంద్ర స్థానంగా ఉన్నారు. దానికి తగిన ప్రత్యుత్తరం: (విశ్వాసం, మారుమనస్సు, బాప్తిస్మం అనేవాటితో) ప్రభువుకు లోబడి జీవించడమే!

రక్షణ అనే అంశానికి వెనువెంట అపొస్తలుల కార్యాల్లో, సంఘాన్ని గూర్చిన సత్యాన్ని కనుగొంటాం. సువార్త రచనల సందేశాల్లో కీలకమైన పదం - ''రాజ్యం''[6] కొన్ని చోట్ల మాత్రమే ''సంఘం'' అని సూచింపబడింది. అపొస్తలుల కార్యాల్లోనైతే - కీలకమైన పదం - ''సంఘం'' విశేషించి ''రాజ్యం''[7] అనే పదం ఒక్కసారే అపొస్తలుల కార్యాల్లో కన్పిస్తుందికాని; అందులో ''సంఘం'' - అనే పదం ఇరవైకంటె ఎక్కువసార్లు ఉపయోగించబడింది. అపొస్తలుల కార్య గ్రంథంలో - సంఘంయొక్క ఆరాధన, సంఘంయొక్క పని, సంఘంయొక్క నిర్వహణ, సంఘంయొక్క ఏకత్వం, సంఘంయొక్క క్రమశిక్షణను సహితం మనం నేర్చుకోగలం.

పరిశుద్ధాత్మను గూర్చి దైవసత్యాన్ని కూడా మనం అపొస్తలుల కార్యాల్లో కనుగొనగలం. పరిశుద్ధాత్మయొక్క పని తన్నుతాను బయలు పర చుకొనడం కాకపోయినా, పరిశుద్ధాత్మయొక్క పనిని గూర్చి తెలియజేసే లేఖన భాగాలు అపొస్తలుల కార్యాల్లో ఏభైకి పైనే ఉన్నాయి. పరిశుద్ధాత్మయొక్క అద్భుతకార్యాలు,[8] అద్భుతంకాని కార్యాలు ఈ గ్రంథంనుండి నేర్చుకోగలుగుతాం.

## 3. ప్రసంగించడం

ప్రసంగించడం అనే కోణంనుండి అపొస్తలులకార్యాలను చదువవచ్చు. ఈ

రచనలో కన్పించే ప్రసంగాలను విభజించి పరిశీలించవచ్చు. యూదా శ్రోతలకు దైవప్రేరేపణతో ప్రసంగించిన ప్రసంగీకులున్నారు. యూదేతర శ్రోతలను, వారు వివిధములైన పూర్వచరిత్రలకు తగినట్లు సమీపించారు. ఒక సువార్తికుడైతే సంఘపు పెద్దలకు ప్రసంగించాడు (అపొ. 20:17-35).

## 4. ప్రార్థన

ప్రార్థన అనే కోణంనుండి కూడా అపొస్తలుల కార్యాలను చదవొచ్చు. ఇందులో ఆది సంఘం ప్రార్థించిన సమయ సందర్భాలను గుర్తించి, దాఖలు చేయబడ్డ ప్రార్థనలను విడమర్చి పరిశీలించవచ్చు. ప్రభువును వెంబడించినవారు లేక అనుసరించినవారు ప్రార్థనా పూర్ణులైయున్నారు.

## 5. కార్యసిద్ధి లేక అభివృద్ధి

సంఘం సంఖ్యలో అభివృద్ధి చెందిన కోణంలోనుండి అపొస్తలుల కార్యాలను చదవొచ్చు. ఆది సంఘం ఉద్రేకం కలిగించేలా అభివృద్ధిపొందింది![9] అంత త్వరితంగా అది ఎలా అభివృద్ధి చెందింది? దాని రహస్యమేమి? ఈ రచనలో గుండా మనం వెళ్లేటప్పుడు, క్రైస్తవ్యం యొక్క వ్యాప్తికి తోడ్పడిన కొన్ని పరిస్థితులను మనం గమనించవచ్చు. ఉదాహరణకు, ప్రతి క్రైస్తవుడు యితరులతో సువార్తను పంచుకోవాలనే సంగతిని లూకా ఒత్తి పలుకుతాడు. అపొస్తలుల కార్యాల్లో, సంఘంయొక్క ప్రాముఖ్యమైన పని -సువార్త ప్రకటన, అంటే యేసునుగూర్చి యితరులకు చెప్పడం. పైగా, సువార్త ప్రతి ఒక్కరికని అపొస్తలుల కార్యాలు నొక్కి పలుకుతుంది. సువార్త యూదులకు ఎంతో అన్యజనులకుకూడా అంతేనన్న వాస్తవాన్ని ఈ రచన అక్కర కలిగి సూచిస్తుంది. అంతేగాక, సువార్త ప్రతివర్గంవారికి, అంటే- ధనికులకు దరిద్రులకు; విద్యావంతులకు, విద్యావిహీనులకు; స్త్రీపురుషులకు; యవ్వనులకు, వృద్ధులకు; నీతిగా నడుచుకొనేవారికి, నీతి తప్పి నడిచేవారికి అవసరమే ఇందులో ఏ భేదంలేదు (జరిగిన మార్పుల ఉదాహరణలను; మారిన వారి వ్యత్యాసాలను ఆలోచించి చూడు).

### పని

అపొస్తలుల కార్యాలను మళ్లీ, మళ్లీ చదవాలని; చదివే ప్రతిసారి మరొక కోణంలో చదవాలని అనుకున్నాం. అయితే, ఈ రచనగుండా మనం ఒక్కసారే వెళ్లగలం. గనుక నేను ప్రతి (సూచింపబడిన) అంశాన్ని తక్కిన వాటిని తాకుకొంటూ వెళ్లతాను. ప్రతిదానికి నేను న్యాయం జరిగించలేను. కాని ఏ పరిధుల్లో ఈ రచనను పఠించే వీలుంటుందో వాటిని గుర్తించేలా మీ ఆలోచనను రేకెత్తించ ప్రయత్నిస్తాను. నీ

జీవితంలో మిగిలిన భాగం, ఈ గొప్ప గ్రంథం యొక్క లోతులలోనికి దిగుకొంటూ పోవచ్చు.

అపొస్తలుల కార్యగ్రంథం మీద వ్రాయబడిన అనేక యితర రచనలవలెగాక, క్లాసు రూముల్లోను, ప్రసంగవేదికలమీదను ఉపయోగింపబడేలా, ప్రసంగశాస్త్ర పంథాలో నేను ఈ గ్రంథాన్ని సమీపిస్తాను. (పరిచయాన్ని లెక్కించకుండ) నేను ప్రారంభించి నప్పుడు, 26 పాఠాల్లో దీన్ని కుదించాలని మొదట ప్లాన్ చేసుకొన్నాను. కావాలను కుంటే, ఆరు నెలల్లో ఈ విషయాన్ని చదవడానికి అది ఉపయోగపడుతుంది. అయితే పాఠాలు పెద్దవిగా ఉన్నట్టు వెంటనే గమనించాను. గనుక వాటిలోనుండే రెండు మూడు పాఠాలను తయారుచేశాను. అపొస్తలుల కార్యాల్లో 28 అధ్యాయాలున్న కారణాన, ఈ అధ్యాయాల్లో ఎక్కువ భాగం - గొప్ప సత్యాలతో నింపబడినందున, నా పాఠాల్లో ఎక్కువ భాగం - సాధారణమైన క్లాసురూములోగాని, ప్రసంగంగాగాని ఉపయోగించడానికి పెద్దవిగా ఉంటాయి, ఉన్న విషయాలలో, నీకు అవసరమను కున్నవి ఏరి తీసికోవచ్చు. నీ ఎన్నికలో, నీ విద్యార్థులయొక్క ఆత్మసంబంధమైన అవసరతలు ప్రధాన పాత్ర వహిస్తాయి.

ప్రసంగ శాస్త్ర ద్వారణిలో నేను చర్చించినా, లేఖన భాగంలో ఉండే ప్రధానాంశా లన్నిటిని యిందులో చుట్టప్రయత్నిస్తాను. ఈ పాయింట్లన్నీ సహజంగా పాఠంలో యిమడ్చలేకపోతే, foot notesలో గాని తరువాత వ్యాసాల్లోగాని వాటిని చర్చిస్తాను.[10] ఈ వరుసలో అందించబడుతున్న వర్తమానం ఎక్కువ దీర్ఘకాలం ఉండేలా ప్రత్యక్షం కావచ్చు, గనుక నేను తగినంతగా వివరించకుండ తప్పిపోయిన వాటిని గూర్చి తెలియజేస్తే, నాకు సహాయం చేసినట్లౌతుంది. నీవు తెలియజేసే ఏ అభిప్రాయాన్నైనా నేను అభినందిస్తాను.

విషయాన్ని ఎంత ఆచరణయోగ్యంగా చేయాలో అంతగా చేయడానికిగాను, ఈ విషయాన్ని మరోవిధంగా ఎలా సమీపించవచ్చో, ప్రసంగ సూచికలో చూపుతాను. అంతేగాక, ఈ వర్తమానం యింకా ఏవిధంగా చూడవచ్చోకూడా సూచిస్తాను. స్థలం ఉంటే, కొన్ని సప్లమెంటరీ వ్యాసాలను కూడా చేర్చుతాను. ఈ సమాచారపు ''మూట'' - అమూల్యమైన అపొస్తలుల కార్యగ్రంథాన్ని బోధించడానికిని, ఉపదేశించడానికిని నిన్ను పురికొల్పునని నిరీక్షిస్తున్నాను.

మామూలుగానే ఈ వర్తమానాన్ని తయారుచేయడానికి అనేక మూలాలమీద ఆధారపడ్డాను. Foot noteలో చూస్తే, నీవు ఈ సంగతిని గ్రహించవచ్చు. నలభై సంవత్సరాలకుపైగా నేను అపొస్తలుల కార్యాలను ప్రసంగించుచుతూ, ఉపదేశిస్తూ ఉన్నాను గనుక, ఈ పుస్తకాన్ని గ్రహించడంలో నాకు సహాయపడిన వారికి గణ్యతనిచ్చే మార్గమేలేదు. 1954లో Abilene Christian Universityలో అపొస్తలుల కార్యాల

కోర్సును ఉపదేశించిన **J. W. Roberts** అనే గ్రీకు పండితుని నేను సూచించాలి. అటుపిమ్మట, **J. W. McGarvey** యొక్క ***New Commentary on Acts of Apostles.***[11] అనే రచనను గత సంవత్సరాల్లో అనేకసార్లు తిరగేశాను ఈ వరుస క్రమానికిగాను, మొదటి సారిగా సమయం దొరికినంతవరకు లోతుగా ఈ రచనను సమీపించ ప్రయత్నించాను.

## ముగింపు

అపొస్తలుల కార్యాల్లో సూచింపబడిన కాలంవరకే ప్రభువైన యేసు "తాను చేయుచు బోధించుచున్నవాటిని" కొనసాగించలేదు. సంఘం అనే తన శరీరంలో ఆయన సజీవంగా ప్రసన్నులైయున్నారు![12] ఆయన మన ద్వారా తన పనిని కొనసాగిస్తున్నారు. మనమే ఆయన కండ్లు, చెవులు, చేతులు, కాళ్లునైయున్నాం (1 కొరింథీ. 12:12-27). దేవుడు యింకా తన సంఘ చరిత్రను "నిత్యత్వపు లేఖా ప్రమాణాల్లో" వ్రాస్తూనే ఉన్నారు. ఆయన 20వ పుస్తకం ముగించి, 21వది ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నట్టున్నారు.[13] తాను దాఖలు చేస్తున్న దానితో ఆయన ఆనందిస్తున్నారని నీవు భావిస్తున్నావా? దేవుడు క్రొత్తనిబంధన సిద్ధాంతాన్ని పునరుద్ధరించడానికి మాత్రమే సహాయపడరు; వారి ఆసక్తిని, వారి స్వభావాన్నికూడా పునరుద్ధరించడానికి సహాయం చేస్తారు. ఈ పఠనం ఆ కార్యసాధనకు సహాయపడ గలదని నిరీక్షిస్తున్నాను!

---

సూచనలు

[1]వివరింపబడిన అవుట్‌లైన్ తరువాత పాఠంలో యివ్వబడింది. [2]అపొ. 13:2; 15:28; 16:6. [3]అపొ. 5:19-20; 8:26; 27:23. [4]అపొ. 11:28; 20:11-12. [5]అపొ. 18:9; 23:11. [6]అది అలా ఎందుకు వాడబడిందంటే - పాతనిబంధన ప్రవక్తల సందేశం-మెస్సీయా రాజ్యాన్ని స్థాపిస్తాడనేదే. [7]**Glossary**లో చూడు. ప్రవచనాలున్నా, రాజ్యాన్ని స్థాపించ డానికిబదులు, సంఘాన్ని స్థాపించాడని - వెయ్యేండ్ల పరిపాలన వాదులు అన్నారు. కాని అసలు వాస్తవమేమంటే - క్రీస్తు పునరుత్థానం తరువాత వచ్చిన మొదటి పెంతెకొస్తు దినాన స్థాపింపబడిన సంఘమే, పాతనిబంధనలో ప్రవక్తలు ప్రవచించిన రాజ్యం! [8]అపొస్తలుల కార్యాల్లో - "ఆత్మయొక్క పని" - అనే అంశాన్ని ఈ వరుసలోనే తరువాత చూద్దాం. [9]లూకా పలికిన ఆరు "సంగ్రహ వాఙ్మాలను" (కథనాలను) చదివి చూడు: 6:7; 9:31; 12:24; 16:5; 19:20; 28:30-31 ప్రతి కథనంలోనూ అభివృద్ధి సూచింపబడింది. [10]స్థలం లభించేదాన్ని బట్టి ఈ సంచికలో **Supplementary articles** చెదరి ఉంటాయి, ఒక సంచికనుండి మరియొక దానికి రిఫరెన్సులు మాత్రం తరచుగా చూపుతూ ఉంటాను.

[11]Delight, Ark.: Gospel Light Publishing Co., n.d). McGarvey's Commentary ప్రతి లైబ్రెరీలో ఉండాలి. దీనిలో మనం కొన్ని సంగతులను ఎరిగియుండవచ్చు. అయినా, అది అపొస్తలుల కార్యాలమీద లోతైన భావాలనిచ్చే అమూల్యమైన మూలమైయుంటుంది. [12]ఎఫెసీ 1:22-23 ఆ సంఘము ఆయన శరీరమని సూచిస్తుంది. [13]ఇరవైయవ శతాబ్దం దాదాపు ముగిసిపోయినట్టే, ఇరవైయొకటవ శతాబ్దం ప్రారంభంకానున్నది.